

TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్



WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354



హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-253 | పేజీలు:-4 | శుక్రవారం 28-08-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM


## భారత్, చైనాలపై నేపాల్ మంత్రి ఆసక్తికర పోలిక.. రెండూ ముఖ్యమేనని స్పష్టం



- తండ్రి స్థానంలో తల్లిని, తల్లి స్థానంలో తండ్రిని భర్తీ చేయలేమన్న నేపాల్ విదేశాంగ మంత్రి
- భారత్, చైనాలతో తమ సంబంధాలు ప్రత్యేకమైనవని వెల్లడి
- దేశ వాణిజ్యంలో మూడింట రెండొంతులు భారత్‌తోనేనని స్పష్టీకరణ
- చైనా బీఆర్ఐ నుంచి ఒక్క డాలర్ కూడా రాలేదని వ్యాఖ్య

భారత్, చైనాలతో తమ దేశ సంబంధాలపై నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తల్లి స్థానాన్ని- మిగతా 2 లో

## నేపాల్ వరదల విషాదం.. గ్రామాలకు గ్రామాలే మాయం



- నేపాల్, టిబెట్ సరిహద్దుల్లో భారీ ఆకస్మిక వరదలు
- హిమనీనదం చరియలు విరిగిపడటంతో నదుల్లో పెరిగిన నీటిమట్టం
- ఇప్పటివరకు 165 మందికి పైగా మృతి, వందల మంది గల్లంతు
- గల్లంతైన వారిలో 100 మందికి పైగా భారతీయ పర్యాటకులు
- సహాయక చర్యల కొనసాగింపు, భారీగా ఆస్తి నష్టం

నేపాల్-టిబెట్ సరిహద్దుల్లోని హిమాలయ ప్రాంతంలో బుధవారం సంభవించిన జల ప్రళయం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. హిమనీనదం చరియలు విరిగిపడి నదిలోకి కూలడంతో ఒక్కసారిగా వచ్చిన ఆకస్మిక వరదలకు గ్రామాలు, పట్టణాలు తుడిచిపెట్టుకుపోయాయి. ఈ ఘోర విపత్తులో ఇప్పటివరకు నేపాల్, టిబెట్‌లలో కలిపి 165 మందికి పైగా మరణించగా, వందల మంది గల్లంతయ్యారు. వీరిలో పెద్ద సంఖ్యలో విదేశీ పర్యాటకులు ఉన్నారు. ఆగస్టు 26న లెంధే నదిలో భారీగా మంచు, రాళ్లు, బురద కూలిపోవడంతో కేవలం 30 నిమిషాల్లోనే నీటిమట్టం 9 మీటర్ల వరకు - మిగతా 2 లో

## కేటీఆర్‌కు రాఖీ కడతారా, లేదా?.. కవిత రిప్లయ్ ఇదే!



- సోదరుడు కేటీఆర్‌పై మాజీ ఎంపీ కవిత తీవ్ర అసంతృప్తి
- రాఖీ పండుగకు కూడా అందుబాటులో ఉండకపోవడంపై ఆవేదన
- ఆడబిడ్డగా తన ఆత్మగౌరవం దెబ్బతిన్నదని భావోద్వేగ వ్యాఖ్య
- బీఆర్ఎస్‌లో అంతర్గత సంక్షోభం వల్లే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం లేదని విమర్శ
- హరీశ్ రావు బీజేపీ మద్దతుతో పార్టీని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని ఆరోపణ

రేపు రాఖీ పండుగ నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు - మిగతా 2 లో

# ఓటర్ల జాబితా సవరణ: ఫేక్ డాక్యుమెంట్లపై ఎన్నికల సంఘం గట్టి హెచ్చరిక

- ఓటర్ల జాబితా సవరణలో తప్పుడు పత్రాలిస్తే కఠిన చర్యలని హెచ్చరిక
- తెలంగాణ ఓటర్లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి హెచ్చరిక
- రాష్ట్రవ్యాప్తంగా 92 లక్షల మందికి పైగా ఓటర్లకు నోటీసులు జారీ
- తప్పుడు సమాచారమిస్తే జైలు శిక్ష తప్పదని స్పష్టం




తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎవరైనా తప్పుడు పత్రాలు సమర్పిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)

## పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు



- కడియం శ్రీహరిపై వ్యాఖ్యల నేపథ్యంలో కౌశిక్ రెడ్డికి నోటీసులు
- కౌశిక్ రెడ్డిని రాజకీయంగా బలి చేసేందుకు కుట్ర జరుగుతోందన్న వేముల ప్రశాంత్ రెడ్డి
- సీఎం, కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు ఎథిక్స్ కమిటీ పరిధిలోకి రావా? అని ప్రశ్న

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తెలంగాణ శాసనసభ ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. - మిగతా 2 లో

## భారత ప్రజాస్వామ్యం ప్రత్యేకం.. వంగింది తప్ప విరగలేదు



- దక్షిణాసియాలో యువతరం నిరసనలపై శశిథరూర్ వ్యాఖ్యలు
- పొరుగు దేశాలతో భారత ప్రజాస్వామ్యాన్ని పోల్చిన కాంగ్రెస్ ఎంపీ
- మన వ్యవస్థ వంగింది కానీ విరిగిపోలేదని వ్యాఖ్య
- భారత ప్రజాస్వామ్యానికి స్వీయ-సవరణ శక్తి ఉందని వెల్లడి

భారత ప్రజాస్వామ్యం విశిష్టతను కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కొనియాడారు. - మిగతా 2 లో

# మొజ్తబా ఖొమైనీ బతికే ఉన్నారు, కానీ తీవ్రంగా గాయపడ్డారు

- ఇరాన్‌తో యుద్ధం త్వరలోనే ముగియనుందన్న డొనాల్డ్ ట్రంప్
- సుప్రీం లీడర్ ఖొమైనీ తీవ్రంగా గాయపడ్డారని సంచలన వ్యాఖ్యలు
- రాత్రికి రాత్రే ఇరాన్‌కు చెందిన 22 బోట్లను ధ్వంసం చేశామని వెల్లడి




ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం త్వరలోనే ముగియనుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తబా ఖొమైనీ తీవ్రంగా గాయపడినప్పటికీ, ఇంకా ప్రాణాలతోనే ఉన్నారని పేర్కొన్నారు.

## నేపాల్ వరదలు.. ఏపీ, తెలంగాణకు చెందిన 29 మంది గల్లంతు



- నేపాల్ వరదల్లో చిక్కుకున్న తెలుగు రాష్ట్రాల యాత్రికులు
- ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మంది గల్లంతు
- యాత్రికుల భద్రతపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమీక్షలు
- బాధితుల సహాయం కోసం ఢిల్లీలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు
- కేంద్ర ప్రభుత్వం, రాయబార కార్యాలయాలతో సమన్వయం

నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు కైలాస మానస సరోవర యాత్రకు - మిగతా 2 లో

## రాజకీయాల్లోకి జెన్ జీ.. ఇగో వీడి యువతను కలుపుకుపోవాలి



- ప్రామాణికత, భాగస్వామ్యం కోరుకుంటున్న జెన్ జీ యువత
- ఇగోను పక్కనపెట్టి యువతను భాగస్వామ్యం చేయాలన్న లోకేశ్
- నియోజకవర్గాల్లో యువత, ఇన్‌ఫ్లుయెన్సర్లతో చర్చిస్తామని వెల్లడి
- యువత నుంచి అద్భుతమైన ఆలోచనలు వస్తున్నాయని వ్యాఖ్య
- ముంబైలో ఫార్చ్యూన్ ఇండియా అవార్డుల కార్యక్రమంలో కీలక ప్రసంగం

రాజకీయ పార్టీలు, నాయకులు తమ సంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలికి, పాలనలో, - మిగతా 2 లో

## పల్నాడు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి



- చిలకలూరిపేట వద్ద ఆటోను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు
- ఏడుగురు అక్కడికక్కడే మృతి
- ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం తీరని శోకాన్ని మిగిల్చిందన్న జగన్

పల్నాడు జిల్లా చిలకలూరిపేట అడ్డరోడ్డు వద్ద చోటుచేసుకున్న ఘోర రోడ్డు- మిగతా 2 లో

# చిలకలూరిపేట వద్ద ఘోర ప్రమాదం ఏడుగురి మృతిపై సీఎం దిగ్భ్రాంతి

- పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఆటోను ఢీకొన్న ప్రైవేటు బస్సు.. ఏడుగురు అక్కడికక్కడే మృతి
- మృతులంతా వేలూరు గ్రామానికి చెందిన వారిగా గుర్తింపు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని చంద్రబాబు ఆదేశం




పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం

# పల్నాడు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి - ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందడంపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, ఆటోను బలంగా ఢీకొన్న ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత హృదయవిదారకమని ఆయన అన్నారు. మృతులందరూ చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందినవారిగా గుర్తించారని, ఒకే ప్రాంతానికి చెందిన పలువురు ఇలా అనూహ్యంగా ప్రాణాలు కోల్పోవడం తీరని శోకాన్ని మిగిల్చిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. బాధితుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలు పునరావృతం కాకుండా రహదారి భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని అన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# చిలకలూరిపేట వద్ద ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి - వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విజయవాడ నుంచి తిరుపతికి వెళ్తున్న ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, చిలకలూరిపేట వద్ద ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులంతా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన వారని అధికారులు గుర్తించారు. ఒకే గ్రామానికి చెందిన ఏడుగురు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాద విషయం తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు స్పందించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత ఉత్తమమైన వైద్య చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారిని గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# కేటీఆర్‌కు రాఖీ కడతారా, లేదా?.. కవిత రిప్లయ్ ఇదే!

మొదటిపేజీ తరువాయి - కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సోదరుడికి రాఖీ కట్టే అవకాశం మరోసారి దక్కకపోవడంపై ఆమె తీవ్ర ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆడబిడ్డగా తన ఆత్మగౌరవం దెబ్బతిన్నదని వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాఖీ పండుగ ప్రస్తావన రాగా కవిత భావోద్వేగానికి గురయ్యారు. "ఈసారి కేటీఆర్‌కు రాఖీ కడతారా?" అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆమె స్పందిస్తూ, "పోయినసారి అడిగితే ఆయన ఊర్లో లేకుండా పారిపోయారు. ఈసారి అడగకుండానే ఏకంగా విదేశాలకు వెళ్లిపోయారు. ఆడబిడ్డలమైన మాకు కూడా ఆత్మగౌరవం ఉంటుంది కదా? మా ఆత్మగౌరవం చాలా తీవ్రంగా దెబ్బతింది" అని ఆవేదనతో అన్నారు. రాఖీ అంటే రక్త సంబంధమని, దాన్ని రాజకీయాలతో ముడిపెట్టకూడదని ఆమె హితవు పలికారు. రాఖీ విషయంలో తన అసంతృప్తిని వెళ్లగక్కడంతోనే కవిత ఆగలేదు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు, బీజేపీ-ఆర్ఎస్ఎస్ మద్దతుతో బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇందుకోసం మెదక్‌లో రహస్య సమావేశాలు కూడా నిర్వహించారని అన్నారు. "నా సోదరుడు కేటీఆర్ చాలా అమాయకుడు, అందుకే నన్ను ఒక పథకం ప్రకారం పార్టీ నుంచి బయటకు పంపించారు" అని కవిత ఆరోపించారు. బీఆర్ఎస్‌లో ప్రస్తుతం తీవ్ర అంతర్గత సంక్షోభం నడుస్తోందని, అందుకే ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. పార్టీలో నెలకొన్న ఈ సంక్షోభం కారణంగానే ప్రజల పక్షాన నిలబడటంలో విఫలమవుతున్నారని అన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనించి, తమలాంటి వారిని ఆశీర్వదించాలని కోరారు.

# పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి - కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వచ్చిన ఫిర్యాదును విచారించేందుకు ఈ నెల 29న ఉదయం 11 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్-1లో ఎథిక్స్ కమిటీ సమావేశం కానుంది. అయితే, ఈ నోటీసులపై బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఎథిక్స్ కమిటీ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని... కౌశిక్ రెడ్డిని రాజకీయంగా బలిచేసేందుకే ఈ కుట్రలు పన్నుతోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు దానం నాగేందర్, మందుల సామేల్, వీర్లపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో మాట్లాడిన తీవ్రమైన పదజాలం, అసభ్య సైగల వీడియోలను ఈ సందర్భంగా వేముల ప్రదర్శించారు. సభలో సీఎం, అధికార పక్ష నాయకులు చేసిన బెదిరింపులు, వ్యాఖ్యలు ఎథిక్స్ కమిటీ పరిధిలోకి రావా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా, కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని స్పీకర్ సిఫార్సు చేసిన సమయంలో అసలు ఎథిక్స్ కమిటీయే మనుగడలో లేదని, అలాంటప్పుడు ఆ అంశాన్ని కమిటీకి ఎలా రెఫర్ చేస్తారని వేముల నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధి పొంది ఇప్పుడు అదే పార్టీపై విమర్శలు చేస్తున్న కడియం శ్రీహరి వైఖరిని మాత్రమే కౌశిక్ రెడ్డి ఆక్షేపించారని, దీనిపై కక్షపూరితంగా వ్యవహరించడం కాంగ్రెస్ మార్క్ రాజకీయాలకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు.

# ఓటర్ల జాబితా సవరణ: ఫేక్ డాక్యుమెంట్లపై ఎన్నికల సంఘం గట్టి హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి - హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని, నకిలీ పత్రాలను సమర్పించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓటర్లు సమర్పించే పత్రాలను, డిక్లరేషన్లను అధికారులు స్వతంత్రంగా ధ్రువీకరిస్తారని సీఈఓ కార్యాలయం వెల్లడించింది. ప్రభుత్వ అధికారికి తప్పుడు సమాచారం అందించడం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 217 ప్రకారం శిక్షార్హమని పేర్కొన్నారు. అదేవిధంగా, ఓటర్ల జాబితా సవరణలో తప్పుడు డిక్లరేషన్ ఇస్తే ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్ 31 ప్రకారం జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 2 లక్షల మందికి పైగా ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. మొత్తం మీద 92.8 లక్షల మంది ఓటర్లకు నోటీసులు అందజేయనున్నారు. వీరిలో 60.5 లక్షల మంది ఓటర్ల డేటాలో వ్యత్యాసాలు ఉండగా, మరో 32.3 లక్షల మంది వివరాలు 2002 ఓటర్ల జాబితాతో సరిపోలడం లేదని అధికారులు గుర్తించారు. విచారణ సమయంలో ఓటర్లు గానీ, వారి కుటుంబ సభ్యులు గానీ తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలని అధికారులు సూచించారు. ఓటర్లు తమ వివరాల స్థితిని ఆన్‌లైన్‌లో మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి, ఎపిక్ నంబర్ నమోదు చేసి, ఓటీపీ ద్వారా స్వయంగా ధ్రువీకరించుకోవచ్చని వెల్లడించారు.

# భారత్, చైనాలపై నేపాల్ మంత్రి ఆసక్తికర పోలిక.. రెండూ ముఖ్యమేనని స్పష్టం

మొదటిపేజీ తరువాయి - తండ్రి, తండ్రి స్థానాన్ని తల్లి భర్తీ చేయలేరని, ఈ రెండు దేశాలతో తమకు ఉన్న అనుబంధం అటువంటిదేనని ఆయన పేర్కొన్నారు. ఖాట్మండులో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో భారత్, చైనాలతో సమతుల్య దౌత్యంపై ఎదురైన ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు. నేపాల్‌ను చైనా తన గుప్పిట్లోకి తీసుకుందంటూ భారత మీడియాలో వస్తున్న కథనాలను ఆయన తోసిపుచ్చారు. తమ విదేశాంగ విధానం భావోద్వేగాల ఆధారంగా కాకుండా, కేవలం దేశ ప్రయోజనాల ప్రాతిపదికన ఉంటుందని స్పష్టం చేశారు. నేపాల్ మొత్తం వాణిజ్యంలో మూడింట రెండొంతులు వాటా కేవలం భారత్‌తోనే జరుగుతోందని, ఈ విషయంలో మరో దేశం దరిదాపుల్లో కూడా లేదని ఆయన గుర్తుచేశారు. చైనా ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ఒప్పందంపై కూడా ఆయన కీలక విషయాలు వెల్లడించారు. 2017లో ఒప్పందం కుదిరినప్పటికీ, గత పదేళ్లలో బీఆర్ఐ ప్రాజెక్టుల కింద తమకు ఒక్క డాలర్ నిధులు కూడా అందలేదని స్పష్టం చేశారు. నేపాల్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని, ఇంధనం, పర్యాటకం, సాంకేతిక, మౌలిక సదుపాయాల రంగాల్లో భారత కంపెనీలు ముందుకు రావాలని ఆయన ఆహ్వానించారు. ఈ మేరకు ఎన్డీటీవీ తన కథనంలో పేర్కొంది.

# రాజకీయాల్లోకి జెన్ జీ.. ఇగో వీడి యువతను కలుపుకుపోవాలి

మొదటిపేజీ తరువాయి - నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో యువతను క్రియాశీల భాగస్వాములను చేయాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. జెన్ జీ యువత ఆలోచనలకు అనుగుణంగా రాజకీయాలు మారాల్సిన అవసరం ఉందని, వారిని తక్కువ అంచనా వేయరాదని హితవు పలికారు. బుధవారం నాడు ముంబైలో జరిగిన 'ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40' అవార్డుల కార్యక్రమంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజకీయాలు, పాలనలో యువత భాగస్వామ్యంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువతరంతో నా అనుభవం ద్వారా నేను నేర్చుకున్న అతిపెద్ద పాఠం చాలా సులభమైంది. వారిని ఎప్పుడూ తక్కువ అంచనా వేయొద్దు, వారిని తక్కువ చేసి మాట్లాడొద్దు. వారిని మొత్తం అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములను చేయాలి" అని అన్నారు. రాజకీయాల్లో యువత ప్రాధాన్యంపై ప్రస్తుత చర్చకు చాలా కాలం ముందే తాను, తమ ముఖ్యమంత్రి గారు యువతతో మమేకమవుతున్నామని లోకేశ్ గుర్తుచేశారు. తాము ఒక నియోజకవర్గానికి వెళ్లినప్పుడు, అక్కడి యువత, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో ప్రత్యేకంగా సమావేశమవుతామని వివరించారు. "'మేము ఇంకా మెరుగ్గా ఎలా చేయగలం?', 'ఈ నియోజకవర్గంలో విభిన్నంగా ఏం చేయొచ్చు?' అని వారిని అడుగుతాం" అని తెలిపారు. ఇలాంటి నిర్మాణాత్మక చర్చల నుంచి ఎన్నో అద్భుతమైన ఆలోచనలు పుట్టుకొస్తాయని, వాటిని కేవలం వినడమే కాకుండా, అమలు చేయడానికి తమ వద్ద ఒక పక్కా వ్యవస్థ ఉందని లోకేశ్ తెలిపారు. "యువత నుంచి వచ్చే ఆలోచనలను స్వీకరించి, వాటిని ఫాలో-అప్ చేసే విధానం మాకుంది. వారిని సంభాషణలో భాగం చేయడమే వారు కోరుకుంటున్న మొదటి విషయం అని నేను నమ్ముతున్నాను" అని ఆయన పేర్కొన్నారు. యువత సూచనలు, ఆలోచనలతో పాలనను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రాజకీయ నాయకులు కూడా తమ వైఖరిని మార్చుకోవాలని లోకేశ్ సూచించారు. "రాజకీయ నాయకులుగా మనం మన ఇగోని, అడ్డుగోడలను వదిలేయడం చాలా ముఖ్యం. ఈ రోజుల్లో యువత మీతో భావోద్వేగ స్థాయిలో మమేకమవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. వారు మీ నుంచి కోరుకునేది కేవలం ప్రామాణికత మాత్రమే" అని అన్నారు. కల్మషం లేనితనం, పారదర్శకతే భారతదేశంలో తర్వాతి తరం రాజకీయ నాయకులకు ముఖ్యమైన లక్షణాలుగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. "భారతదేశంలో నవతరం రాజకీయ నాయకుల నుంచి యువత ఆశిస్తున్నది అదేనని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి - ప్రభుత్వ ప్రాధాన్యతలైన మౌలిక సదుపాయాల కల్పన, విద్య, సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, "స్వర్ణాంధ్రప్రదేశ్2047" లక్ష్యాలకు అనుగుణంగా ఈ పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 10,060 పోస్టులను నాలుగు దశల్లో భర్తీ చేయనుండగా, వాటి షెడ్యూల్ కింది విధంగా ఉంది:

మొదటి విడత: 1,523 పోస్టులు (ఇప్పటికే ఉన్నత విద్యా శాఖ 2026 మే 15న నోటిఫికేషన్ జారీ చేసింది).

రెండో విడత: 3,231 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 సెప్టెంబర్ 15).

మూడో విడత: 2,311 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 అక్టోబర్ 15).

నాలుగో విడత: 2,995 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 అక్టోబర్ 15).

ఇప్పటికే తొలి దశ నోటిఫికేషన్ జారీ కాగా, మిగతా మూడు దశల వివరాలు ఇవిగో!

రెండో విడత: 3,231 పోస్టులు (నోటిఫికేషన్: 2026 సెప్టెంబర్ 15)

సెప్టెంబర్‌లో జారీ చేయనున్న ఈ నోటిఫికేషన్‌లో గ్రూప్-1 సర్వీసులతో పాటు పోలీస్ శాఖలో అత్యధిక పోస్టులు ఉన్నాయి.

సెప్టెంబర్‌లో జారీ చేయనున్న ఈ నోటిఫికేషన్‌లో గ్రూప్-1 సర్వీసులతో పాటు పోలీస్ శాఖలో అత్యధిక పోస్టులు ఉన్నాయి.

గ్రూప్-1 సర్వీసులు (149 పోస్టులు): డిప్యూటీ కలెక్టర్: 11 డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ): 36 అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టీ): 14 మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-××: 12 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్: 35 డిప్యూటీ రిజిస్ట్రార్ (సహకార శాఖ): 10

ఇతర కీలక పోస్టులు (3,082): పోలీస్ శాఖ: సివిల్ ఎస్సై (182), ఏఆర్ ఎస్సై (116), సివిల్ కానిస్టేబుల్స్ (542), ఏఆర్ కానిస్టేబుల్స్ (205), కమ్యూనికేషన్ కానిస్టేబుల్స్ (200), ఏపీఎస్పీ ఎస్సై (71), ఏపీఎస్పీ కానిస్టేబుల్స్ (80) సహా మొత్తం 1,500కు పైగా పోస్టులున్నాయి.

ఇతర శాఖలు: వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (164), అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (196), ఫైర్‌మెన్ (158), జైలు వార్డర్లు (171), హార్టికల్చర్ ఆఫీసర్ (45), ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-××× (దేవాదాయ శాఖ) (104).

మూడో విడత: 2,311 పోస్టులు (నోటిఫికేషన్: 2026 అక్టోబర్ 15)

ఈ దశలో గ్రూప్-2, ఇంజనీరింగ్, ప్రొహిబిషన్ శాఖల్లోని కీలక పోస్టులను భర్తీ చేయనున్నారు.

గ్రూప్-2 సర్వీసులు (673 పోస్టులు): డిప్యూటీ తహశీల్దార్: 200 డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్: 176 గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ ఆఫీసర్ (జీఎస్టీఓ): 40 ప్రొహిబిషన్ ఁ ఎక్సైజ్ సబ్-ఇన్‌స్పెక్టర్: 25 సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్-××: 7 సచివాలయం, హెచ్ఓడీలలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు, అకౌంటెంట్లు.

ఇంజనీరింగ్, ఇతర పోస్టులు (1,638): అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఏఈఈ): ఇరిగేషన్ (224), పంచాయతీరాజ్ (100), గ్రామీణ నీటి సరఫరా (73), ఆర్‌డబీ (75) సహా పలు శాఖల్లో మొత్తం 428 పోస్టులు.

విద్యుత్ సంస్థల్లో ఏఈఈలు: ఏపీ ట్రాన్స్‌కో (200), ఏపీ జెన్‌కో (100), డిస్కంలు (మొత్తం 329) కలిపి 629 పోస్టులు.

ఇతరాలు: ప్రొహిబిషన్ ఁ ఎక్సైజ్ కానిస్టేబుల్ (400), అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (50).

నాలుగో విడత: 2,995 పోస్టులు (నోటిఫికేషన్: 2026 అక్టోబర్ 15)

ఈ విడత దాదాపు పూర్తిగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి (మెగా డీఎస్సీ) కేటాయించారు.

పాఠశాల విద్యా శాఖ (2,991 పోస్టులు): సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ), స్కూల్ అసిస్టెంట్లు, ఇన్‌స్ట్రక్టర్లు, డీఈవో పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు. సబ్జెక్టుల వారీగా ఖాళీల వివరాలను సంబంధిత డీఎస్సీ నోటిఫికేషన్‌లో ప్రకటిస్తారు.

**వయోజన విద్య: అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు 4 ఉన్నాయి.**

ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సంబంధిత శాఖలు వెంటనే ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లు, అర్హతలకు సంబంధించిన సమాచారాన్ని నియామక సంస్థలకు అందించాలని ఆదేశించారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్, రిజర్వేషన్ పాలసీ, సర్వీస్ రూల్స్‌ను కచ్చితంగా పాటిస్తూ నియామక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ భారీస్థాయి నియామక ప్రకటనతో రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులలో కొత్త ఆశలు చిగురించాయి..

# భారత ప్రజాస్వామ్యం ప్రత్యేకం.. వంగింది తప్ప విరగలేదు: శశిథరూర్



పొరుగు దేశాల్లో యువత చేపట్టిన నిరసనల ధాటికి ప్రభుత్వాలు, వ్యవస్థలు కుప్పకూలినప్పటికీ, భారత ప్రజాస్వామ్య వ్యవస్థ మాత్రం ఆ ఒత్తిడికి "వంగింది తప్ప విరగలేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఖాట్మండులో జరిగిన ఓ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో భారత్‌తో పాటు మయన్మార్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ వంటి ఆరు దక్షిణాసియా దేశాల్లో యువత సారథ్యంలో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయని ఆయన గుర్తుచేశారు. బంగ్లాదేశ్, శ్రీలంకలలో పాలకులు దేశం విడిచి పారిపోగా, నేపాల్‌లో ఎన్నికల ద్వారా పాలనలో మార్పు వచ్చిందని, పాకిస్థాన్‌లో సైన్యం కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు చోటుచేసుకుందని ఆయన వివరించారు. అయితే, భారత్‌లో పరిస్థితి వీటికి భిన్నంగా ఉందని శశిథరూర్ అభిప్రాయపడ్డారు. భారత ప్రజాస్వామ్యంలో స్వీయ-సవరణ చేసుకునే యంత్రాంగం ఉందని, మారిన పరిస్థితులకు అనుగుణంగా మన వ్యవస్థ ఆశ్చర్యకరమైన వేగంతో సర్దుబాటు చేసుకుందని ఆయన పేర్కొన్నారు. యువత నిరసనల నుంచి తలెత్తిన ప్రజా ఒత్తిడి కారణంగా ఒక మంత్రి రాజీనామా చేయాల్సి రావడమే ఇందుకు నిదర్శనమని ఆయన తెలిపారు. "భారత వ్యవస్థ వంగింది కానీ విరగలేదు. ఇదే అతిపెద్ద వ్యత్యాసం" అని శశిథరూర్ స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా స్పందించే ఈ లక్షణమే భారత ప్రజాస్వామ్యంపై తనకు నమ్మకాన్ని కలిగిస్తోందని, ఇది మన ప్రజాస్వామ్య బలానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# నేపాల్ వరదలు.. ఏపీ, తెలంగాణకు చెందిన 29 మంది గల్లంతు

మొదటిపేజీ తరువాయి - నేపాల్ వరదల్లో చిక్కుకున్న తెలుగు రాష్ట్రాల యాత్రికులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మంది గల్లంతుయాత్రికుల భద్రతపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమీక్షలుబాధితుల సహాయం కోసం ఢిల్లీలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుకేంద్ర ప్రభుత్వం, రాయబార కార్యాలయాలతో సమన్వయంనేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల యాత్రికులను తీవ్ర కష్టాల్లోకి నెట్టాయి. ఈ విపత్తు కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మందితో సహా మొత్తం 29 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు గురువారం తెలిపారు. వీరిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు యాత్రికుల ఆచూకీ తెలియరాలేదని, మరో 34 మంది సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. కర్నూలు-ఆదోనికి చెందిన నలుగురు టిబెట్‌లో క్షేమంగా ఉండగా, తిరుపతి ప్రాంతానికి చెందిన 28 మంది యాత్రికులు ఖాట్మండులో సురక్షితంగా ఉన్నట్లు రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) ద్వారా సంప్రదించి నిర్ధారించుకున్నారు. గల్లంతైన ఏడుగురిలో చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గుంటూరుకు చెందిన వారున్నారు. వీరిలో ముగ్గురు ఈశా ఫౌండేషన్ నిర్వహించిన యాత్రలో పాల్గొన్నారని, వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయని తెలిపారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకురావడమే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బాధితుల వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, ఖాట్మండు, చైనాలలోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. రోడ్డు, వాయు మార్గాల పునరుద్ధరణతో పాటు, అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా యాత్రికులను తరలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యల కోసం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. తెలంగాణకు చెందిన 22 మంది యాత్రికుల ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తెలిపారు. మొదట 23 మంది గల్లంతైనట్లు భావించినా, రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక యాత్రికుడు తన కుటుంబంతో మాట్లాడటంతో అతను సురక్షితంగా ఉన్నట్లు తేలింది. గల్లంతైన వారిలో ఆరుగురు తెలంగాణకు చెందినవారు కాగా, 17 మంది తెలంగాణ మూలాలున్న ఎన్నారైలు. వీరిలో చాలామంది నేపాల్-టిబెట్ సరిహద్దులోని రసువా, రసువాగధి, గైరాంగ్ వంటి ప్రాంతాల్లో ఉన్నట్లు చివరిసారిగా తెలిసిందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఢిల్లీలోని తెలంగాణ భవన్, హైదరాబాద్‌లోని సచివాలయంలో హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు దాదాపు 80-100 కాల్స్ వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర విదేశాంగ శాఖ, భారత రాయబార కార్యాలయాలతో సమన్వయం చేసుకుంటూ గల్లంతైన వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. బాధితుల కుటుంబాలు, ట్రావెల్ ఆపరేటర్ల నుంచి వచ్చిన సమాచారాన్ని ధ్రువీకరించుకుంటూ సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.



# టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది



మొదటిపేజీ తరువాయి - వల్లే అమెరికా అత్యంత ధనిక దేశంగా మారిందని, విదేశీ కంపెనీలు తమ తయారీ యూనిట్లను అమెరికాకు తరలించాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. సౌత్ కరోలినాలోని మిర్టిల్ బీచ్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ ర్యాలీలో ట్రంప్ ప్రసంగించారు. "నాకు అత్యంత ఇష్టమైన పదం టారిఫ్. ఆ పదాన్ని నేను ప్రేమిస్తున్నాను. అది మనల్ని విపరీతంగా ధనవంతుల్ని చేసింది" అని వ్యాఖ్యానించారు. సుంకాల విధానం వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా, అమెరికన్లకు ఉద్యోగాలు కూడా లభిస్తున్నాయని ఆయన తెలిపారు. విదేశీ కార్ల తయారీ కంపెనీలకు తాను ఒకటే చెబుతున్నానని ట్రంప్ అన్నారు. "అమెరికాకు కార్లను ఎగుమతి చేయాలంటే 25 శాతం సుంకం కట్టాలి. అది సాధ్యం కాదంటే, ఇక్కడికే వచ్చి మీ కార్ల ఫ్యాక్టరీలను నిర్మించుకోవాలి. ఇప్పుడు సౌత్ కరోలినాలో అదే జరుగుతోంది" అని ఆయన వివరించారు. ఈ విధానం వల్ల దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ పెట్టుబడులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విధానాల వల్ల అమెరికాలోకి సుమారు 19.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయని ట్రంప్ తెలిపారు. దేశవ్యాప్తంగా వందల, వేల సంఖ్యలో ఫ్యాక్టరీలు నిర్మిస్తుండటంతో నిర్మాణ రంగంలో ఉద్యోగాలు భారీగా పెరిగాయని అన్నారు. నవంబర్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలిస్తే తాను తెచ్చిన పన్ను, వాణిజ్య విధానాలు తలకిందులవుతాయని, ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్‌లో రిపబ్లికన్ల నియంత్రణ కొనసాగేందుకు తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
శుక్రవారం 28-08-2026

# అన్ మ్యాఫింగ్ ఓటర్లకు నోటీసులు.. ఓటు తొలగదు.. డిసి చాముండేశ్వరి



**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 27:** ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమంలో భాగంగా 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు అందించే విషయమై ఆల్విన్ కాలనీ సర్కిల్ డిసి చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డిసి చాముండేశ్వరి మాట్లాడుతూ అన్-మ్యాపింగ్ కేటగిరీల్లో ఉన్న ఓటర్లకు బీఎల్వోలు నోటీసులు అందించి, వివరాలను యాప్‌లో నమోదు చేస్తారని అన్నారు. నిర్ణీత తేదీ మరియు సమయంలో ఓటర్లు నిర్ణీత కేంద్రాలలో ఈఆర్వో, ఏఈఆర్వో ఎదుట ధ్రువపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ ద్వారా కూడా వారికి ఇచ్చిన నోటీసులో పేర్కొన్న పత్రాలు అప్లోడ్ చేసే అవకాశం ఉందని తెలియజేశారు. నోటీసు వచ్చినంత మాత్రాన ఓటు తొలగదని, అర్హులైన ఓటర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఎలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సంస్కృతిని బలోపేతం చేయడమే లక్ష్యం.. ఖేల్ ఇండియా సంబాద్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 27:** ఆగస్ట్ 29 జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రీడా సంస్కృతిని పునరుద్ధరించడానికి మరియు అట్టడుగు స్థాయి నుండి ప్రతిభను గుర్తించి క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఆల్విన్ కాలనీ డివిజన్ లో మై భారత్ ఆధ్వర్యంలో యువత, క్రీడాకారులు ప్రధానమంత్రి మోడీ ప్రసంగాన్ని వినడానికి అలాగే ఖేల్ ఇండియా ప్రారంభోత్సవాన్ని వీక్షించడానికి లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అనంతరం సైక్లింగ్ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారుడు సాయి చరణ్ యాదవ్ ను సన్మానించడం జరిగింది.

# నేపాల్ వరదల్లో హైదరాబాద్ యువతి గల్లంతు



**నిజం న్యూస్ హైదరాబాద్ ఆగస్టు 27:** నేపాల్ వరదల్లో హైదరాబాద్ లోని ఎల్బీనగర్ కు చెందిన యువతి గల్లంతయింది. ఎల్బీనగర్ పరిధిలోని వాస్తు కాలనీకి చెందిన సుహాసిని రెడ్డి అనే యువతి నేపాల్ లో సంభవించిన భారీ వరదల్లో చిక్కుకుని గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న వాస్తు కాలనీలో ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. వివరాల్లోకి వెళితే.. నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కందిమల్ల మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఎల్బీనగర్ వాస్తు కాలనీలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సుహాసిని రెడ్డి ఉన్నత చదువులు చదివింది. కాగా 2004లో నల్గొండ జిల్లా మునుగోడు మండలం గూడపూర్ గ్రామానికి చెందిన సంజీవరెడ్డితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. సుహాసిని రెడ్డి, సంజీవరెడ్డి ఇద్దరు భార్యాభర్తలు సాఫ్ట్ వేర్ ఇంజినీర్ లుగా పనిచేస్తున్నారు. మొదటగా న్యూజిలాండ్ దేశానికి వెళ్లి, స్థిరపడ్డారు. ఉద్యోగరీత్యా ఆస్ట్రేలియాకు వెళ్లారు. ఈ క్రమంలో అమెరికా నుంచి వచ్చిన తన స్నేహితురాలితో కలిసి సుహాసిని రెడ్డి ఆస్ట్రేలియా నుంచి ఈ నెల 19న హైదరాబాద్ కు చేరుకున్నారు. ఆస్ట్రేలియా నుంచి మరో స్నేహితురాలితో మానస సరోవరం యాత్ర టికెట్స్ ను మూడు నెలల క్రితం బుక్ చేసుకుంధి ఈ క్రమంలో సుహాసిని రెడ్డి హైదరాబాద్ నుంచి వెళ్లగా ఆమె స్నేహితురాలు ఆస్ట్రేలియా నుంచి నేపాల్ రాజధాని ఖాట్మండుకు వచ్చింది. ఆదివారం అక్కడ ఇద్దరు కలిశారు. అనంతరం టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా మొత్తంగా 29 మందితో కలిసి మానస సరోవరం యాత్రకి వెళ్తున్నట్లు సుహాసిని రెడ్డి తన కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కాగా మంగళవారం రాత్రి 8 గంటల నుంచి సుహాసిని రెడ్డి ఫోన్ కలవకపోవడం కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. సుహాసిని రెడ్డి వెళ్లిన ప్రాంతాల్లో వరదలు వచ్చాయని తెలియడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఇప్పటి వరకు సుహాసిని రెడ్డి ఆచూకీ లభించలేదని ఎన్ని రకాలుగా ప్రయత్నం చేసినా సమాచారం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారత ప్రభుత్వం వెంటనే మానస సరోవరం యాత్రికుల వివరాలు, సమాచారం చెప్పాలని యాత్రీకులను సురక్షితంగా తీసుకురావాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# వికారాబాద్ డిఆర్ఓ మంగీలాల్ మృతి



**నిజం న్యూస్ వికారాబాద్, ఆగస్టు 27:** వికారాబాద్ జిల్లా డిఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న మంగీలాల్ అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో సెలవులో ఉన్న ఆయన గురువారం కన్నుమూశారు. డీఆర్వోగా పనిచేసిన కొద్దికాలంలోనే మంచి పరిపాలనా నైపుణ్యంతో విధులు నిర్వర్తించారని ఉద్యోగులు కొనియాడారు. ప్రజా సేవలో చక్కటి పనితీరు కనబరిచిన అధికారిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు.

# తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిని ఆత్మీయంగా పలకరించిన సీఎం రేవంత్ రెడ్డి

### ఎమ్మెల్యే మేనకోడలి వివాహ వేడుకలు శుభపరిణామం



**నిజం న్యూస్ షాద్ నగర్, ఆగస్టు 27:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు విశాల శ్రావణ్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు. గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు వివాహ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక నేతలను పరిచయం చేశారు. ఈ వివాహ వేడుకకు ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా హాజరై అందర్నీ ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆత్మీయ పలకరింపుకు తాంఢ్ర విశాల శ్రవణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించారు.

# మైనింగ్ ఏడీ జయరాజు నివాసాల్లో ఏసీబీ సోదాలు



**నిజం న్యూస్ హైదరాబాద్ ఆగస్టు 27:** ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకులు (ఇూణ) జయరాజు నివాసాలు, కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ (ఇూజదీ) అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. హైదరాబాద్ ఏసీబీ జేడీ సాయి మనోహర్, వరంగల్ డీఎస్పీ సాంబయ్య పర్యవేక్షణలో సూర్యాపేట, తాండూరు, బోడుప్పల్ సహా మొత్తం 12 ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేపట్టారు ఇప్పటివరకు జరిపిన సోదాల్లో బోడుప్పల్ ఈస్ట్ హనుమాన్ నగర్‌లోని రెండు అంతస్తుల భవనం, జనగామ జిల్లాలో 5 ఎకరాల వ్యవసాయ భూమి, రూ. 1.50 లక్షల నగదు, రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలతో పాటు భారీగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పోస్టల్ సేవింగ్స్ పత్రాలను అధికారులు గుర్తించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాలు, బ్యాంకు ఖాతాల లావాదేవీలను పరిశీలిస్తుండగా, సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి.

# హైదర్ నగర్ గ్రామం లోని సర్వే నెం 145 సర్వే నెం 163 లో ఉన్న వసంత్ నగర్ కాలనీ,యన్.ఆర్.యస్.ఏ కాలనీ తదితర కాలనీలను 22ఏ క్రింద నిషేధిత ఆస్తుల జాబితా నుండి తొలగించాలి జనసేన నాయకులు: ప్రేమకుమార్

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 27:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కూకట్‌పల్లి మండలం, హైదరాబాద్ గ్రామంలోని సర్వే నంబర్లు 145 (90 ఎకరాలు) మరియు 163 (14.26 ఎకరాలు) భూములను భూభారతి పోర్టల్‌లోని నిషేధిత ఆస్తుల జాబితా నుండి తొలగించవలసిందిగా కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎం.ఎల్.ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఈ సర్వే నంబర్ల భూములు భూభారతి పోర్టల్‌లోని నిషేధిత జాబితాలో ఉండటం వల్ల అక్కడ రిజిస్ట్రేషన్లు, బిల్డింగ్ పర్మిషన్లు మరియు ఇతర లావాదేవీలు నిలిచిపోయాయని ఈ భూములకు సంబంధించి వివాదం చాలా కాలం కిందటే పూర్తయిందని, న్యాయపరంగా ప్రైవేట్ వ్యక్తులకు హక్కులు పూర్తిగా ఖాయమయ్యాయని పేర్కొన్నారు.ప్రభుత్వం కూడా గతంలో ఈ భూములపై ప్రైవేట్ వ్యక్తుల హక్కులను అంగీకరించిందని,ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను మ్యూటేషన్ చేయాలని సూచిస్తూ 2004 ( మెమో నెంబర్.28908/జీూ×/2004-1), 2006 మరియు 2008 లలో మెమోలు చేయబడ్డాయని, 2005 లో మ్యూటేషన్ ఆర్డర్ (దీ/7869/2001) కూడా ఇచ్చారని,ఈ భూములకు 2006-2009 మధ్య యు ఎల్ సి క్రమబద్ధీకరణ జరిగిందని, హెచ్ యుడిఎ నుండి లేఅవుట్ అనుమతులు (1987, 1989 లలో) మరియు జిహెచ్ఎంసి నుండి ఎల్ఆర్ఎస్/బిల్డింగ్ పర్మిషన్లు పొంది 2004 నుండి



ఇటీవలి వరకు ఈ భూముల కొనుగోలు, అమ్మకాలు ఎటువంటి ఆటంకం లేకుండా జరిగాయని, వివాదం లేని ఈ భూములను ఇటీవల మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల నిజమైన కొనుగోలుదారులు/యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వాటిని నిషిద్ధ జాబితా నుండి తొలగించాలని విన్నవించారు. లేని పక్షంలో ఈ నిషేధ చట్టం పై ప్రజల పక్షాన జనసేన పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తామని తెలిపారు.

# జేఎన్‌టీయూహెచ్ గౌతమి హాస్టల్‌లో అర్ధరాత్రి హల్‌చల్ జూనియర్ విద్యార్థులపై దాడి, హాస్టల్ గది ధ్వంసం



**నిజం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి, ఆగస్టు 27:** జేఎన్‌టీయూహెచ్ గౌతమి బాయ్స్ హాస్టల్‌లో గురువారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో సీనియర్ విద్యార్థులు హల్‌చల్ చేసిన ఘటన కలకలం రేపింది. మంజీరా బాయ్స్ హాస్టల్‌కు చెందిన సీనియర్ విద్యార్థులు మద్యం సేవించి గౌతమి హాస్టల్‌లోని 3వ అంతస్తుకు వచ్చి, అక్కడి జూనియర్



విద్యార్థులను అసభ్య పదజాలంతో దూషిస్తూ బయటకు రావాలని బెదిరించినట్లు విద్యార్థులు ఆరోపించారు. జూనియర్లు భయంతో రూంలో గడియ పెట్టుకొని బయటకు రాకపోవడంతో హాస్టల్ గది తలుపులు, అద్దాలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో, సీసీటీవీ ఆధారాలు అందుబాటులో ఉన్నాయని, ఘటన సమయంలో విధుల్లో ఉన్న హాస్టల్ సెక్యూరిటీ సిబ్బంది కూడా విషయాన్ని గమనించినట్లు విద్యార్థులు తెలిపారు. ఈ విషయమై గౌతమి హాస్టల్ విద్యార్థులు జేఎన్టియూహెచ్ ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహారెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు. విద్యార్థుల ఫిర్యాదుపై ప్రిన్సిపాల్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ ఘటనపై కమిటీ ఏర్పాటు చేసి, యూనివర్సిటీ ఆస్తులను ధ్వంసం చేసిన విద్యార్థులతో పాటు ర్యాగింగ్/వేధింపులకు పాల్పడుతున్న విద్యార్థులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. హాస్టళ్లలో విద్యార్థుల భద్రతకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలను యూనివర్సిటీ యాజమాన్యం తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వ విద్యాలయ విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్, వర్షిత్, కోటేష్, సాయిరాం, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ -- పూర్తి పారదర్శకంగా లాటరీ

### ఆగస్టు 28 నుంచి 31 వరకు నిర్వహణ

### యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం

### వదంతులను నమ్మవద్దు ...మధ్యవర్తులకు ఆస్కారం లేదు

### హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి గౌతం

**నిజం న్యూస్ హైదరాబాద్, ఆగస్టు 27:** ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా హైదరాబాద్ పరిధిలో నిర్మించనున్న ఇండ్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ ఈ నెల 28 నుంచి 31 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రతి రోజూ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు చొప్పున 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు రోజుల పాటు ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం తెలిపారు. ఈ లాటరీ ప్రక్రియనంతటినీ యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని, ఎటువంటి అనుమానాలు, అపోహలకు తావివ్వకుండా పూర్తి పారదర్శకంగా లాటరీ డ్రా తీసేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థలాభావం భద్రతా ఏర్పాట్లు తదితర కారణాల వలన లాటరీ కేంద్రాల్లోకి దరఖాస్తు దారులందరినీ అనుమతించలేమని, అయితే, ఆయా కేంద్రాల వద్ద లాటరీ జరుగుతున్న తీరును ప్రజలందరూ స్క్రీన్లపై వీక్షంచేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లాటరీ ప్రక్రియ ప్రత్యక్ష ప్రసారాన్ని ˆస్త్రష్త్రవ్.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ లోనూ హౌసింగ్ డిపార్ట్ మెంట్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ˆస్త్రష్త్రు.శీటటఱఎఖుశ్రీ తో ఉన్న ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ ల ద్వారా చూడవచ్చని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ పథకం కింద ఇండ్లు కావాలనుకునే వారి నుంచి ఈ నెల 15 వరకు దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. వచ్చిన దరఖాస్తులన్నిటినీ పరిశీలించడమే కాకుండా, అనర్హులుగా గుర్తించిన వారి నుంచి అభ్యంతరాలను కూడా తీసుకుని పరిష్కరించినట్లుగా వైస్ ఛైర్మన్ వి పి గౌతం తెలిపారు.

లాటరీ షెడ్యూల్

ఆగస్టు 28 వ తేదీ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం గండిమైసమ్మ ఫంక్షన్ హాల్ లోనూ, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోయినపల్లి లోని మల్లారెడ్డి గార్డెన్స్ లో, రాజేంద్రనగర్ మైలార్ దేవులపల్లి కు చెందిన లాటరీని లక్ష్మీగుడ పొదుపు సంఘం హాల్ లోనూ , నాంపల్లి నియోజకవర్గం రెడ్ హిల్స్ లోని వెట్స్ గార్డెన్ లో నిర్వహిస్తారు.

ఆగస్టు 29 వ తేదీ

ఖైరతాబాద్ ఎంఎల్యే కాలనీకి సంబంధించిన లాటరీని కుమరంభీం ఆదివాసీ భవన్ సేవాలాల్ బంజారా భవన్ లో నూ, కూకటపల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కమ్యూనిటీ హాల్ లోనూ, అంబర్ పేట నియోజకవర్గం లాటరీని మహరాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ లోనూ, బహదూర్ పుర నియోజకవర్గం లోని ఎస్ డి ఆర్ పెర్ల్ ప్యాలెస్ లో నిర్వహిస్తారు.

30 వ తేదీ

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని రాయదుర్గం ప్రాజెక్టు లాటరీ ని గచ్చిబౌలిలోని నిర్మిత కేంద్ర ప్రాంగణంలోనూ, మలక్ పేట నియోజకవర్గానికి చెందిన లాటరీని చంపాపేటలోని సాదియా ఫంక్షన్ హాల్ లో నూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లాటరీని బండ్లగూడ రాజీవ్ స్వగృహ కమ్యూనిటీ హాల్ లోనూ, మేడ్చల్ నియోజకవర్గం లాటరీని పోచారం స్వగృహ కమ్యూనిటీ హాల్ లో నిర్వహిస్తారు.

**31 వ తేదీ**

మల్కాజిగిరి కౌకూర్ ప్రాజెక్టు లాటరీ ప్రక్రియను ఆల్వాల్ విబిఆర్ గార్డెన్స్ లోనూ, సనత్ నగర్ పాటిగడ్డ లాటరీని హెవన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లోనూ, మహేశ్వరం జల్ పల్లి ప్రాజెక్టు లాటరీనీ బడంగిపేట్ ప్రజా భవన్ లోనూ, కార్వాన్ కుల్సుంపుర ప్రాజెక్టు లాటరీని నిర్వహిస్తారు.

దళారీలకు ఆస్కారం లేదు అపోహలను, వదంతులను నమ్మవద్దు

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో సిఫారసులు, మధ్యవర్తుల ప్రమేయం అనేది ఉండదని పూర్తి పారదర్శకంగా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు లోబడే ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియ జరుగుతుందని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ స్పష్టం చేశారు ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో అన్ని అర్హతలున్నప్పటికీ లాటరీ లోతమ పేరు రాకున్నా దరఖాస్తుదారులు దిగులు పడవద్దనీ, తదుపరి విడతలో నిర్మించే టవర్స్ అర్హులుగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్నవి పైలట్ ప్రాజెక్టు మాత్రమే అని, మొత్తం లక్ష ఇండ్లను నిర్మిస్తామని ఆయన తెలిపారు. అంతే కాకుండా అనర్హులైన దరఖాస్తు దారులు కూడా, ప్రభుత్వం త్వరలో ప్రకటించే ఎంఐజి హౌసింగ్ పథకంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సొంత ఇండ్లు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నదని పేర్కొన్నారు. ఈ పథకంలో లాటరీలో ఇండ్లు రాకున్నా ఇండ్లు ఇప్పిస్తామంటూ కొంత మంది మధ్యవర్తులు చెపుతున్నారని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ఆధార రహితమైన ప్రచారాలను నమ్మవద్దనీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు కోసం ఎవరినీ ఆశ్రయించవద్దనీ ఆయన సూచించారు. ఇండ్లు ఇప్పిస్తామని ఎవరైనా చెప్పినా నమ్మవద్దనీ ఆయన అన్నారు. పూర్తి పారదర్శకంగా అర్హులైన దరఖాస్తు దారులకే ఇండ్లను కేటాయిస్తామనీ, ఈవిషయంలో ఏమైనా సందేహాలుంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 040 24603572 కు ఫోన్ చేయవచ్చనీ, ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నా ఆ సమాచారాన్ని కూడా కాల్ సెంటర్ ద్వారా తమ దృష్టికి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కూకట్పల్లి నియోజకవర్గంలో భారీ కాంగ్రెస్ పార్టీ చేరికలు

### కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 27:** కూకట్పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ శివాజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో



కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ గౌడ్ సారథ్యంలో నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమం టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో కీలకమని బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని బండి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బిసి సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, సోషల్ మీడియా,కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# ఎస్ఐఆర్ పై ప్రజలకు అండగా నిలబడాలి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 27:** ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమంలో భాగంగా 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు అందించే విషయమై ఆల్విన్ కాలనీ సర్కిల్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చాముండేశ్వరి మాట్లాడుతూ అన్-మ్యాపింగ్ కేటగిరీల్లో ఉన్న ఓటర్లకు బీఎల్వోలు నోటీసులు అందించి, వివరాలను యాప్‌లో నమోదు చేస్తారని అన్నారు. నిర్ణీత తేదీ, సమయంలో ఓటర్లు నిర్ణీత కేంద్రాలలో ఈఆర్వో, ఏఈఆర్వో ఎదుట ధ్రువపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ ద్వారా కూడా వారికి ఇచ్చిన నోటీసులో పేర్కొన్న పత్రాలు అప్లోడ్ చేసే అవకాశం ఉందని తెలియజేశారు. నోటీసు వచ్చినంత మాత్రాన ఓటు తొలగదని, అర్హులైన ఓటర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఎలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేసిన ఒక రోజులోనే

# రూ. 1 లక్ష 70 వేల విద్యుత్ బిల్లు.. వీడియో వైరల్



విద్యుత్ బిల్లులకు సంబంధించి సోషల్ మీడియాలో ఇలాంటి అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయి. అక్కడ ప్రజలు అధిక ఛార్జింగ్ గురించి ఫిర్యాదు చేస్తున్నారు. కానీ ఈ రోజుల్లో వైరల్ అవుతున్న వీడియో చూసిన తర్వాత ఇది అధిక ఛార్జింగ్ కంటే మరి ఎక్కువ. వేలల్లో కాదు.. లక్షల్లో సాధారణంగా ఎవరైనా కొత్త విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసుకున్నప్పుడు దాదాపు నెల రోజుల తర్వాత బిల్లు వస్తుంది. కానీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియో ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ వీడియోలో ఒక వ్యక్తి కొత్త విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసిన ఒక రోజు తర్వాత తనకు వచ్చిన విద్యుత్ బిల్లును చూసి నివ్వెరపోతున్నారు. విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసిన మరుసటి రోజు బిల్లు రావడమెంటని ఆశ్చర్యపోతున్నారు. ఆ బిల్లు ఎంతో తెలుసా? అక్షరాల రూ.1.70 లక్షలు. ఆ వ్యక్తి తనకు వచ్చిన విద్యుత్ బిల్లు వీడియో సోషల్ మీడియాలో పోస్టు చేయగా, తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

**మీటర్ అమర్చిన మరుసటి రోజే రూ.1.70 లక్షల బిల్లు:**

విద్యుత్ బిల్లులకు సంబంధించి సోషల్ మీడియాలో ఇలాంటి అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయి. అక్కడ ప్రజలు అధిక ఛార్జింగ్ గురించి ఫిర్యాదు చేస్తున్నారు. కానీ ఈ రోజుల్లో వైరల్ అవుతున్న వీడియో చూసిన తర్వాత ఇది అధిక ఛార్జింగ్ కంటే మరి ఎక్కువ. వేలల్లో కాదు.. లక్షల్లో బిల్లు రావడం షాక్‌కు గురి చేసిందని సదరు ఇంటి యజమాని చెబుతున్నాడు. ఈ వైరల్ వీడియోలో ఒక వ్యక్తి గోడపై ఏర్పాటు చేసిన కొత్త స్మార్ట్ మీటర్ వైపు కెమెరాను తిప్పి, 'మీటర్ నిన్నే ఏర్పాటు చేశారు. చూడండి కేవలం ఒక రోజులోనే రూ. 1,70,700 బిల్లు వచ్చింది' అని చెబుతున్నాడు. దీని తరువాత అతను తన చేతిలో ఉన్న బిల్లును కూడా చూపించి 'ఇలాంటి బిల్లులు వస్తే మీరు ఏమి చేస్తారు?' అని ప్రశ్నిస్తున్నాడు. ఈ వ్యక్తి వీడియో సోషల్ మీడియాలో చాలా వేగంగా వైరల్ అవుతోంది. ఈ వైరల్ వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అనే ఖాతా నుండి షేర్ చేయబడింది. దీనిని ఇప్పటివరకు 1.34 లక్షలకు పైగా వీక్షించారు. అదే సమయంలో వేలాది మంది ఈ వీడియోపై ఫన్నీ వ్యాఖ్యలు కూడా చేస్తున్నారు.

# పేపర్, నెట్‌వర్కింగ్ రంగాల్లో ఐపీవోల సందడి.. రూ. 300 కోట్ల టార్గెట్‌తో దిగిన కంపెనీలివే..




పర్యావరణహిత పేపర్ల తయారీలో ప్రసిద్ధి చెందిన సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, నెట్‌వర్కింగ్ కేబుల్స్, పరికరాల తయారీదారు ఓరియంట్ కేబుల్స్ (ఇండియా) లిమిటెడ్, తమ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) కోసం మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీకి ముసాయిదా డీఆర్‌హెచ్‌పీలను సమర్పించాయి. సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ రూ. 300 కోట్ల ఐపీవోను లక్ష్యంగా చేసుకోగా, ఓరియంట్ కేబుల్స్ రూ. 700 కోట్ల సమీకరణకు ప్రణాళికలు రచిస్తోంది. పర్యావరణహిత పేపర్ల తయారీలో ప్రసిద్ధి చెందిన సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, నెట్‌వర్కింగ్ కేబుల్స్, పరికరాల తయారీదారు ఓరియంట్ కేబుల్స్ (ఇండియా) లిమిటెడ్ , తమ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) కోసం మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీకి ముసాయిదా డీఆర్‌హెచ్‌పీలను సమర్పించాయి. సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ రూ. 300 కోట్ల ఐపీవోను లక్ష్యంగా చేసుకోగా, ఓరియంట్ కేబుల్స్ రూ. 700 కోట్ల సమీకరణకు ప్రణాళికలు రచిస్తోంది.

**సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ ఐపీవో వివరాలు:**

సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తమ ఐపీవో ద్వారా రూ. 300 కోట్ల విలువైన షేర్లను తాజాగా జారీ చేయనుంది. అలాగే, ప్రస్తుత షేర్‌హోల్డర్లు 3,22,00,000 షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (%ఖీ%) విధానంలో విక్రయించనున్నారు. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 5 గా నిర్ణయించారు. ఈ ఐపీవో ద్వారా సమకూరిన నిధులను కంపెనీ వ్యర్థాల నుంచి 14 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే పవర్ ప్లాంట్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి రూ. 177.507 కోట్లు ఉపయోగించనుంది. అదనంగా, రూ. 34.639 కోట్లను ప్రస్తుత తయారీ ప్లాంట్‌లో రీవైండర్, షీటర్ సామర్థ్యాల మెరుగుదల, ఇన్-హౌస్ వేర్‌హౌస్‌ల నిర్మాణానికి కేటాయించనున్నారు. సుమారు రూ. 72 కోట్లను నిర్దిష్ట రుణాల చెల్లింపునకు, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించుకోనున్నారు. సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్.. రైటింగ్, ప్రింటింగ్ పేపర్, క్రాఫ్ట్ పేపర్, కప్‌స్టాక్ పేపర్ వంటి పర్యావరణహిత స్పెషాలిటీ పేపర్ ఉత్పత్తులను రిటైల్, కార్పొరేట్, విద్య, ప్రభుత్వ రంగ సంస్థలకు అందిస్తోంది.

**ఓరియంట్ కేబుల్స్ లిమిటెడ్ ఐపీవో వివరాలు:**

ఓరియంట్ కేబుల్స్ (ఇండియా) లిమిటెడ్ ఐపీవో కింద షేర్ల విక్రయం ద్వారా రూ.700 కోట్ల వరకు నిధులు సమీకరించాలని చూస్తోంది. ఇందులో రూ. 320 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, సెల్లింగ్ షేర్‌హోల్డర్లు రూ. 380 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 1 గా ఉంటుంది. ఇష్యూ ద్వారా సమకూరిన నిధుల్లో సుమారు రూ. 91.50 కోట్లను తయారీ ప్లాంట్‌లో యంత్ర పరికరాల కొనుగోలు, సివిల్ పనుల కోసం కేటాయించనున్నారు. సుమారు రూ. 155.50 కోట్లను రుణాల చెల్లింపునకు ఉపయోగించనుండగా, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించుకుంటారు. ఈ కంపెనీ దాదాపు రెండు దశాబ్దాలుగా బ్రాడ్‌బ్యాండ్, టెలికాం, డేటా సెంటర్లు, రెన్యువబుల్ ఎనర్జీ వంటి రంగాలకు నెట్‌వర్కింగ్ కేబుల్స్, సొల్యూషన్స్, స్పెషాలిటీ పవర్, ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్, ఇతర సంబంధిత ఉత్పత్తులను అందిస్తోంది.

# మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో సృజన లక్ష్మీనగర్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**నిజం న్యూస్ సంగారెడ్డి, ఆగస్టు 27:** సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ చొరవతో సంగారెడ్డి జిల్లా బీరంగూడ సిఎంసి డివిజన్ పరిధిలోని సృజన లక్ష్మీనగర్ కాలనీలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి గతంలో అమీన్పూర్ సర్కిల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయగా, వాటిలో భాగంగానే సృజన లక్ష్మీనగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సీసీ రోడ్డు పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో శశిధర్ రెడ్డి గురువారం అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి రోడ్లను పరిశీలించారు. త్వరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం కానున్నందున పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి కాలనీవాసులకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు. ప్రభుత్వం కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మంత్రి వివేక్ వెంకటస్వామి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# 'ఆల్ అవుట్'ను సాకెట్‌లో ప్లగ్ చేసి ఉంచుతారా? ఎంత విద్యుత్ వినియోగిస్తుందో తెలుసా?



గుడ్ నైట్, ఆల్ అవుట్ వంటి దోమల వికర్షక యంత్రాలలో చిన్న హీటర్ ఉంటుంది. ఈ హీటర్ ద్రవ పాత్రను వేడి చేస్తుంది. ఇది ద్రవాన్ని వాయువుగా మార్చి దోమలను చంపుతుంది. ఇప్పుడు దీనికి హీటర్ ఉన్నందున మీకు.. దోమలను తరిమికొట్టడానికి ప్రజలు విద్యుత్ యంత్రాలను ఉపయోగించడం తరచుగా కనిపిస్తుంది. అలాగే ఆ తర్వాత కూడా వాటిని సాకెట్‌లో ప్లగ్ చేసి ఉంచుతారు. ఇంత చిన్న యంత్రానికి ఎక్కువ విద్యుత్ ఖర్చు ఉండదని వారు భావిస్తారు. కానీ వాస్తవం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. మీరు కూడా అలాగే ఆలోచిస్తే, ఇప్పుడు మీ ఆలోచనను మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఎందుకంటే ఈ అలవాటు ప్రతి సంవత్సరం మీ జేబుపై ప్రభావం పడుతుందని గుర్తించుకోండి.

యంత్రాలకు చిన్న హీటర్: గుడ్ నైట్, ఆల్ అవుట్ వంటి దోమల వికర్షక యంత్రాలలో చిన్న హీటర్ ఉంటుంది. ఈ హీటర్ ద్రవ పాత్రను వేడి చేస్తుంది. ఇది ద్రవాన్ని వాయువుగా మార్చి దోమలను చంపుతుంది. ఇప్పుడు దీనికి హీటర్ ఉన్నందున మీకు తెలియకపోయినా అది ఎల్లప్పుడూ విద్యుత్తును వినియోగిస్తూనే ఉంటుంది.

5 నుండి 7 వాట్ల విద్యుత్తు వినియోగం: సాధారణంగా ఈ పరికరం 5 నుండి 7 వాట్ల విద్యుత్తును వినియోగిస్తుంది. దీనిని 24 గంటలు నిరంతరం సాకెట్‌కు కనెక్ట్ చేస్తే, అది ప్రతిరోజూ దాదాపు 0.12 యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తుంది. అంటే ఒక నెలలో దాదాపు 3.6 యూనిట్ల విద్యుత్తు, ఒక సంవత్సరంలో దాదాపు 43.8 యూనిట్ల విద్యుత్తు వినియోగమవుతుంది. ఇప్పుడు ఒక యూనిట్ సగటు ధర రూ.5గా పరిగణిస్తే అప్పుడు ఒక యంత్రం మాత్రమే సంవత్సరానికి రూ.219 విలువైన విద్యుత్తును వినియోగిస్తుంది.

వార్షిక ఖర్చు చాలా పెరుగుతుంది: మరోవైపు ఇంట్లో అలాంటి రెండు యంత్రాలు ఉంటే, వార్షిక వ్యయం రూ. 438కు పెరుగుతుంది. చాలా ఇళ్లలో అలాంటి మూడు లేదా నాలుగు యంత్రాలు అమర్చబడి ఉంటాయి. ఇది ఈ ఖర్చును మరింత పెంచుతుంది. సాధారణంగా కనిపించే ఇటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, నిరంతర ఉపయోగంలో విద్యుత్ వినియోగాన్ని పెంచుతాయి. అందుకే వాటిని తెలివిగా ఉపయోగించడం, అలవాటులో నిర్లక్ష్యంగా మారకుండా ఉండటం తెలివైన పని. మరోవైపు, కొంచెం జాగ్రత్తతో మీరు ఏటా వందల రూపాయలు ఆదా చేయవచ్చు.

## భారతీయులకు అదిరిపోయే శుభవార్త..

# ఈ దేశం రూ.7,500కే వీసా.. ఎలా దరఖాస్తు చేసువాలి?

ఫ్రీలాన్స్ వీసా స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులకు స్వతంత్రంగా పనిచేసే అవకాశం, అభివృద్ధి చెందుతున్న సృజనాత్మక రంగానికి ప్రాముఖ్యత, అధిక నాణ్యత గల జీవితాన్ని అందించడం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఫ్రీలాన్స్ వీసాతో వ్యక్తులు తమ వృత్తిపరమైన, అలాగే.. ఒకసారి విదేశాలకు వెళ్లి అక్కడ ఉద్యోగం చేసి మంచి డబ్బు సంపాదించాలని కలలు కంటారు. అయితే, ఖరీదైన వీసాల కారణంగా చాలా మంది కలలు నెరవేరకుండానే ఉంటాయి. కానీ ఇప్పుడు ఒక దేశం కేవలం రూ.7,500కే వీసాను అందించడమే కాకుండా అక్కడ ఒక సంవత్సరం వరకు పని చేసే అవకాశాన్ని కూడా అందిస్తుంది. ఆ దేశం జర్మనీ. జర్మనీ దాని గొప్ప చరిత్ర, ఉత్సాహభరితమైన నగర జీవితం, సుందరమైన ప్రకృతి దృశ్యాలకు ప్రసిద్ధి చెందింది. ఇది ప్రయాణికులు, సృజనాత్మక నిపుణులకు ఇష్టమైన గమ్యస్థానంగా మారింది. దేశ బలమైన ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి చెందుతున్న సృజనాత్మక రంగాలు, అధిక జీవన నాణ్యత భారతీయులతో సహా %జుఖ% యేతర నివాసితులకు దీనిని ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారికి, జర్మనీ ఫ్రీలాన్స్ వీసాను అందిస్తుంది. దీనిని ఫ్రీబెరుఫ్లర్ వీసా అని కూడా పిలుస్తారు. ఇది వారికి ఆర్థిక స్తోమత ఉన్నంత వరకు దేశంలో స్వతంత్రంగా పని చేయడానికి వీలు కల్పిస్తుంది.

**ఫ్రీలాన్స్ వీసా అర్హత ప్రమాణాలు:** స్వతంత్ర శాస్త్రవేత్తలు, కళాకారులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు, అనేక మందితో సహా స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తుల కోసం ఫ్రీలాన్స్ వీసా రూపొందించారు. వీసాకు అర్హత పొందాలంటే దరఖాస్తుదారులు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, ఆర్థిక స్తోమత రుజువు, ఫ్రీలాన్స్ పని రుజువు, అర్హత రుజువు వంటి కొన్ని అవసరాలను తీర్చాలి. వీసా కోసం చెల్లుబాటు అయ్యే ఆరోగ్య బీమా కూడా అవసరం. అదనంగా దరఖాస్తుదారులు జర్మనీ లేదా యూరప్‌లోని వారి సంబంధిత వృత్తిపరమైన రంగంలో వ్యాపార పరిచయాల రుజువును, వారి ప్రణాళికాబద్ధమైన ఫ్రీలాన్స్ ఉపాధి చక్కగా నిర్మాణాత్మకమైన, వివరణాత్మక వివరణను అందించాలి.

**అవసరమైన పత్రాలు:** ఫ్రీలాన్స్ వీసా కోసం దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తుదారులు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు (6 నెలల కంటే పాతవి కావు), ఆర్థిక స్తోమత రుజువు, ఫ్రీలాన్స్ పని రుజువు, అర్హత రుజువుతో సహా అనేక పత్రాలను సమర్పించాలి. జర్మనీలోని రాష్ట్రం లేదా రాష్ట్రం గుర్తింపు పొందిన ఉన్నత విద్యా సంస్థ లేదా పోల్చదగిన శిక్షణా సంస్థ




నుండి డిగ్రీ కూడా అవసరం. వీసా రుసుము సుమారుగా 75 యూరోలు లేదా రూ. 7,486. 45 ఏళ్లు పైబడిన దరఖాస్తుదారులకు, పెన్షన్ లేదా యాజమాన్యంలోని ఆస్తులతో సహా అదనపు పదవీ విరమణ ప్రయోజనాల సర్టిఫికెట్లు అవసరం.

**దరఖాస్తు ప్రక్రియ**

జర్మన్ ఫ్రీలాన్స్ వీసా కోసం దరఖాస్తు ప్రక్రియ సాధారణంగా జర్మనీలోకి ప్రవేశించే ముందు దరఖాస్తుదారుడి స్వదేశం నుండి నేషనల్ డి వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుదారుడు నేషనల్ డి వీసా దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేయాలి. జర్మన్ రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్‌తో అపాయింట్‌మెంట్ తీసుకోవాలి. అవసరమైన పత్రాలను సమర్పించాలి. ఈ ప్రక్రియలో బయోమెట్రిక్ డేటా కూడా సమర్పించాల్సి ఉంటుంది. వీసా మంజూరు చేసిన తర్వాత దరఖాస్తుదారుడు జర్మనీలోకి ప్రవేశించి, వచ్చిన రెండు వారాలలోపు వారి చిరునామాను నమోదు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ తర్వాత వారు ఫ్రీలాన్సర్‌గా లేదా స్వయం ఉపాధి పొందే వ్యక్తిగా వారి నివాస అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవడానికి స్థానిక విదేశీయుల కార్యాలయాన్ని సందర్శించాల్సి ఉంటుంది.

**నివాస అనుమతి, పునరుద్ధరణ:**

ఫ్రీలాన్స్ వీసా సాధారణంగా ఒకటి నుండి మూడు సంవత్సరాల వరకు మంజూరు చేస్తారు. అలాగే దరఖాస్తుదారు అర్హత ప్రమాణాలకు అనుగుణంగా కొనసాగితే పునరుద్ధరిస్తారు. జర్మనీలో ఐదు సంవత్సరాల నిరంతర నివాసం, భాషా ప్రావీణ్యం, ఆర్థిక నిధుల రుజువు తర్వాత ఒక ఫ్రీలాన్సర్ అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఫ్రీలాన్సర్లు స్థానిక పన్ను కార్యాలయంలో నమోదు చేసుకుని పన్ను నంబర్‌ను పొందవలసి ఉంటుంది.

**ఫ్రీలాన్స్ వీసా ప్రయోజనాలు:**

ఫ్రీలాన్స్ వీసా స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులకు జర్మనీలో స్వతంత్రంగా పనిచేసే అవకాశం, అభివృద్ధి చెందుతున్న సృజనాత్మక రంగానికి ప్రాముఖ్యత, అధిక నాణ్యత గల జీవితాన్ని అందించడం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఫ్రీలాన్స్ వీసాతో వ్యక్తులు తమ వృత్తిపరమైన నెట్‌వర్క్‌ను నిర్మించుకోవచ్చు. వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చు. జర్మన్ ఆర్థిక వ్యవస్థకు దోహదపడవచ్చు. వీసా శాశ్వత నివాసానికి కూడా ఒక మార్గాన్ని అందిస్తుంది. ఇది జర్మనీలో దీర్ఘకాలికంగా స్థిరపడాలనుకునే వారికి ఆకర్షణీయమైన ఎంపికగా మారుతుంది.

# పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా తగ్గనున్నాయా? మంత్రి కీలక విషయాలు!




పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా తగ్గనున్నాయా? కేంద్రం పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ వ్యాఖ్యలతో వాహనదారుల్లో ఉత్సాహం నింపింది. మరి పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గనున్నాయా? మంత్రి చెప్పింది నిజమేనా? పూర్తి వివరాలు తెలుసుకుందాం. అలాగే..ఎట్రోల్, డీజిల్ ధరలు త్వరలో తగ్గే అవకాశం ఉందని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి సూచించారు. ముడి చమురు ధరలు రాబోయే రెండు, మూడు నెలలు ప్రస్తుత స్థాయిలోనే ఉంటే, భారతదేశం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే అవకాశం ఉందని ఆయన గురువారం అన్నారు. భారతదేశం వివిధ దేశాల నుండి ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన దగ్గర తగినంత చమురు ఉంది. ఇంధన భద్రత కోసం, భారతదేశం గతంలో కంటే ఎక్కువ దేశాల నుండి చమురు కొనుగోలు చేసే విధానంపై పనిచేస్తోందని అన్నారు.

**40 దేశాల నుండి ముడి చమురును కొనుగోలు:**

ఇదిలా ఉండగా, భారతదేశం తన ముడి చమురు దిగుమతి నెట్‌వర్క్‌ను గతంలో కంటే విస్తరించిందని పూరి అన్నారు. భారతదేశం ఇప్పుడు 27 దేశాల నుండి కాకుండా 40 దేశాల నుండి చమురును దిగుమతి చేసుకుంటోంది. చమురు మార్కెట్ వృద్ధిలో 16% భారతదేశం నుండే వచ్చిందని, కొన్ని నివేదికలు ఇది 25% వరకు పెరగవచ్చని చెబుతున్నాయి.

**రష్యా నుండి సరఫరాలు ఆగిపోతే ఇబ్బందులు:**

రష్యా నుండి చమురు కొనుగోలు చేసే దేశాలపై ద్వితీయ ఆంక్షలు విధించే అమెరికా బెదిరింపుపై పూరి మాట్లాడుతూ, ప్రపంచంలోని మొత్తం చమురు ఉత్పత్తిలో రష్యా 10% వాటాను కలిగి ఉందని అన్నారు. రష్యా లేకపోతే చమురు ధర బ్యారెల్‌కు %వి%130 వరకు పెరిగేదని డేటా చూపిస్తుందన్నారు. టర్కీ, చైనా, బ్రెజిల్, యూరోపియన్ యూనియన్ కూడా రష్యా నుండి చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేశాయన్నారు. గత వారం రష్యా నుండి ముడి చమురు కొనుగోలును కొనసాగించడం వల్ల ప్రపంచ ఇంధన ధరలు స్థిరంగా ఉండవచ్చని, లేకుంటే రష్యా నుండి చమురు దిగుమతులను నిలిపివేసి ఉంటే ముడి చమురు ధర బ్యారెల్‌కు 120-130కి చేరుకునేదని మంత్రి అన్నారు.